## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతి ధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినవి. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు – " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులును కుదిపివేస్తాయి. సంపూర్ణ విశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించే కళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక–ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే రాస్తూ వచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభమువద్దు, నష్టమువద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తి వ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.

*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (01334)2460866, 2461955, 2460309*
*Phones: (01334) 2460866 E-mail :*
*shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 9

# ప్రజ్ఞావతారము యొక్క విస్తార ప్రక్రియ



పండిత శ్రీరామశర్మ ఆచార్య

ప్రపంచములో పుణ్యప్రవృత్తుల ప్రచారానికి మా సమయము,
పలుకుబడి, జ్ఞానము, శ్రమ మరియు సంపదలో కొంత భాగాన్ని
నియమిత రూపంలో వెచ్చిస్తూ వుంటాము

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 9

# ప్రజ్ఞావతారము యొక్క విస్తార ప్రక్రియ

హిందీ మూలరచన :

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ఠ

**పండిత శ్రీరామశర్మ ఆచార్య**

అనువాదము :

**శ్రీమతి సీతామహలక్ష్మి**

ముద్రణ

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,

హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


1. యుగసంధి - గొప్ప పరివర్తన వేళ 1

2. ప్రయోజనానికి తగినట్లుగానే బాధ్యత పెద్దది 7

3. కొన్ని అతిరిక్త వివరణలు 12

4. దైవీసహాయము కూడా అపేక్షితమే 17

5. భగవానుని యొక్క విశేష అనుగ్రహం మరియు అనుదానముల వృపలబ్ధి 22

6. పాత్రత యొక్క తాత్కాలిక ఆవశ్యకత 27

7. ఇది వృథా చేసే సమయము కాదు 32

8. వృద్ధిరించేవారితో కలిసిపోవాలి 37



**యుగశక్తి గాయత్రి**

**వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక**

సం॥ చందా : రూ. 90/- లు   3 సం॥లకు : రూ 250/-లు

10సం॥లకు : రూ. 750/-లు   ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

**గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com




## 1. యుగసంధి - గొప్ప పరివర్తన వేళ

భూమిలోను, భూమి మీద వెదజల్లబడిన విత్తనాలు వర్షం ప్రారంభం కాగానే అంకురాలు వెలికి రావడము మొదలవుతుంది. అంకురములు మొక్కలుగా పెరిగి వృక్షములుగా పరిణితి చెందుతాయి. వృక్షములు విశ్రాంతిగా కూర్చొనవు. వసంతకాలము రాగానే అవి పూలతో నిండిపోతాయి. పూలు మాత్రము స్థిరముగా ఎక్కడుంటాయి? అవి పండ్లుగా మారి అనేకుల ఆకలి బాధను చల్లారుస్తాయి. మళ్ళీ వాటి ద్వారా కొత్తకొత్త విత్తనాలు వుత్పత్తి అవుతాయి. అవి తరువాత అంకురించే సమయము లభించగానే చెట్లుగా కొద్ది సమయములోనే పెరిగి పెద్దవై పరిణితి చెంది ఒక వుద్యానవనముగా రూపుదాలుస్తాయి.

మత్స్యావతారము కథ కూడా ఇటువంటి ఆశ్చర్యజనకమైనదే. బ్రహ్మగారి కమండలములో ఒక చిన్న కీటకరూపములో వున్న చేప మత్స్యావతారరూపములో పెరిగి సమస్త భూమండలాన్ని తన విస్తారముతో నింపివేసింది. ఈ కథ యొక్క నూతన ప్రత్యావర్తన ఈ దినాలలో జరుగనున్నది. 21 వ శతాబ్దపు విశాలమైన వుద్యమము ఒక చిన్న శాంతికుంజ్ ఆశ్రమము నుండి వెలువడుట సంభవమే మరియు అది భారతదేశాన్నే కాదు సంపూర్ణ ప్రపంచానికి తన ఒడినే ఆశ్రయముగా ఇవ్వగలిగేంత చమత్కారము వుత్పన్నమౌతుంది. ప్రపంచము ఒక క్రొత్తరూపాన్ని ధరించి వికృతమైన ఆలోచనలు

పరిష్కృతమై దూరదర్శి వివేకశీలతగా తన విస్తృత పరిచయము ఇవ్వనున్నది.

ఇది బహుమతముల యొక్క యుగము - సంఘశక్తి యొక్క యుగము. పక్షులన్నీ కలిసి ఒక్కసారిగా ప్రయత్నిస్తే ఒక బలమైన వలను ఒక్క కుదుపుతో ఎత్తుకుపోగల సామర్ధ్యము కలిగివుంటాయి. ఇటుకలు కలిసి ఒక భవనాన్ని నిలబెడతాయి. నీటి చుక్కలతో కుండనిండుతుంది. గడ్డి పరకలు కలసి తాడుగా మారి ఏనుగును బంధిస్తాయి. ధూళికణాలు సుడిగాలిగా మారి ఆకాశం అంతా నిండిపోతుంది. వానరులు, ఎలుగుబంట్లు, గోపబాలురు కలిసి చేసిన పనులు యుగయుగాలుగా వినిపిస్తూనే ఉన్నాయి. ఈనాడు సరిగ్గా ఇదే జరగబోతోంది.

ఈనాడు వ్యక్తిగత, సామూహిక జీవితాలలో వ్యాపించియున్న అతివాద అవాంఛనీయతలు, అధికాంశ ప్రజల అనుచితమైన ఆలోచనలు, చేయకూడని పనుల ప్రతిఫలము. ఒకవేళ ఎక్కువమంది మారిపోతే పరిస్థితులలో మార్పు రావడానికి ఆలశ్యము కాదు. పురాతనమైన సత్యయుగము తిరిగివచ్చు దృశ్యము తిరిగి సాకారమై ఎదురుగా నిలుస్తుంది. ఇదే జరగబోతున్నది కూడా. ప్రాచీన కాలములో ఋషి కల్పజీవితము గడిపేవారి సంఖ్య అధికంగా వుండేది. ప్రతివారు సమాజమునుండి చాలా తక్కువగా తీసికొనుట, అధికాధికంగా ఇవ్వడము జరిగేది. ఆ మిగిలిన దాన్ని పరమార్ధ



ప్రయోజనాలకు ఖర్చు చేసి అద్భుతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేవారు. దాని స్మరణే ఈనాడు కూడా ప్రజలు సత్యయుగ పరంపర రూపంగా జరుపుకుంటున్నారు. ఆ సమయము మళ్ళీ తిరిగి రావాలని కోరుతున్నారు. దైత్యుల ఆకరము విశేషంగా వేరుగా వుండదు. వారు కూడా మనిషి రూపురేఖలతోనే వుంటారు. దైత్యులు ప్రపంచాన్ని, ఇతరులను అధికముగా దోపిడి చేస్తారు, ఇదే తేడా. దేవతలు తమ సమయాన్ని, శ్రమను,చింతనను, వైభవాన్ని సత్కర్మలకే వినియోగిస్తారు. అందుచేత వారు పూజింపబడతారు.

ప్రస్తుత పరివర్తన దైత్యవర్గము వారు తమ మొండి వాదాన్ని వెనక్కి నెట్టి సత్ప్రవృత్తులను స్వంతం చేసుకోవాలని ముందుకు వచ్చే, రూపములో అవతరిస్తున్నది. ఈ హడావిడి అనేకమంది అంతరాళాలలో అనాయాసముగానే వస్తుంది. ఆ చమత్కారాన్ని మనమంతా ఈ కన్నులతోనే చూడగలము. దృష్టికోణములో మార్పు రాగానే పరిస్థితులు మారతాయి. వాతావరణము మారి ప్రచలనములలో వచ్చే మార్పులు యుగపరివర్తనగా తెలుసుకొని, చూచి, పరీక్షించటము జరుగుతుంది.

ఈ ప్రయోజనము కొఱకే ఒక సునిశ్చితమైన ప్రణాళిక దైవీచేతనా సంకేతాలతో ఈ రోజులలోనే అవతరించింది. ఈ సాధన, ప్రయాస ప్రక్రియల పేరు "యుగసంధిమహాపురశ్చరణ" గా ఇవ్వబడింది. అది ఆశ్చర్యకరమైన వేగముతో నడుస్తున్నది. అమరకంటకము నుండి నర్మద

యొక్క ధార ఏ విధముగా ప్రస్ఫుటిస్తుందో అలాగే శాంతికుంజ్ నుండి యుగసంధి సంకల్పము పొంగి పొరలింది. సొంత ప్రయోజనముల కొఱకు పూజలు, పారాయణలు, ప్రచార ప్రసారాలకు ఏర్పాట్లు జరుగుతూనే ఉంటాయి. కానీ ఈ సాధనాల సంకల్పమూ, లక్ష్యమూ ఒక్కటే. యుగపరివర్తనకు వుపయుక్త వాతావరణము ఏర్పరచుట, ఎవరికి ఈ మహాప్రయోజనములో కొంచెము ఇష్టము వున్నా వారు దీనిని ఆత్మీయతతో కూడిన పిలుపుగా భావించి పరిగెత్తుకొని వస్తున్నారు. ఈ మహాక్రాంతి ప్రవాహములో వుత్సాహముతో పాల్గొంటున్నారు.

పురశ్చరణ యొక్క తపస్సాధన ప్రారంభ రూపమున ఒక లక్ష దీపయజ్ఞాల సాక్షిగా ఒక కోటిమంది ప్రతిభగలవారిని యజమానుల రూపములో కూడగట్టుట జరిగింది. ఇప్పుడు ప్రజలలో శ్రద్ధా, సద్భావన మరియు ఆతురతను చూస్తుంటే దీనిని సరిగ్గా రెట్టింపు చేశాము. అందువల్ల కొద్ది సమయములో అధికాధిక ప్రతిఫలము పొందగలరు. ఈ వుద్దేశ్యముతోనే సంకల్పము ఆవేశపూరితమైనది. మహాపురశ్చరణ పూర్ణాహుతి 2000 సంవత్సరము చివరిలో పూర్తి అయిపోవచ్చునని ప్రారంభములో నిశ్చయించబడినది. ఇప్పుడు దాని లక్ష్యము రెట్టింపు కావడముతో సంకల్పము కూడా రెండు భాగాలుగా విడగొట్టబడినది. ఇప్పుడు ఐదు-ఐదు సంవత్సరాలలో ఒక-ఒక కోటిమంది చేత 2000 సంవత్సరములోపల పూర్ణాహుతిలో రెండు



కోట్ల మంది పాలుపంచుకునే విధముగా లక్ష్యము ఏర్పరచబడినది. దీపయజ్ఞప్రణాళిక కూడా ఒక లక్ష స్థానాలకుబదులుగా రెండు లక్షల స్థానాలలో జరుగుతుంది.

ప్రారంభంలో ఆలోచించినదేమిటంటే ఈ ప్రణాళిక హరిద్వార్ లేక ప్రయాగ-కుంభమేళా స్థలములో సుసంపన్నము చేయవచ్చునని మరియు ఒకే ప్రదేశములో అందరూ ఒకే చోట చేరితే ఆ వుత్సవము అభూతపూర్వముగా సుందరముగా జరుగుతుందని. కానీ ఇప్పుడు అధిక క్షేత్రాలలో ప్రజలు తమతమ సమీపములలో గల కేంద్రాలలో ఏకత్రితమయ్యే వీలు కలుగుతుంది. మరియు రెండు కార్యస్థానములకు బదులు లక్షల ప్రదేశాలలో ఏకత్రితమయ్యే అవకాశము లభిస్తుంది. పాల్గొనేవారికి రానూ, పోనూ ఖర్చు తగ్గటము, నివాసవ్యవస్థ, భోజనవ్యవస్థ సౌఖ్యంగా జరుగుతుంది. ఈ మహాప్రయాస యొక్క పరిచయము అధికముగా అన్ని క్షేత్రాలలో సులభముగా అందివ్వబడుతుంది. అదే ఈ మహాపురశ్చరణ యొక్క మూలవుద్దేశ్యము.

సంకల్పము మహాకాలునిదని జ్ఞప్తిలో వుంచుకుంటూ కేవలము విషయమును తెలియపరచుట మరియు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేసే పనిని శాంతికుంజ్ సంచాలకులు తమ భుజము మీద వేసుకున్నారు. ఏ మహాశక్తి అయితే మానవుని వంటి ప్రాణికి తన పరిమిత శక్తితో ఏ విధముగానూ చేయలేని పనిని చేసేందుకు ప్రేరణనిచ్చి పనిలోకి దింపి ముందుకు నెట్టి పని చేయిస్తోందో ఆ

మహాశక్తికే మౌళికముగా కీర్తి లభిస్తుంది. అదే ఈ ప్రయోజనాన్ని పూర్తి కూడా చేయిస్తుంది. ఎందుకంటే యుగపరివర్తన యొక్క నియోజనము కూడా దానిదే.

శాంతికుంజ్ సంచాలకులు దాదాపుగా 80 సంవత్సరముల వయస్సుకు చేరబోతున్నారు. వారి శరీరము కూడా మానవశరీరపు విధానాన్ని , మర్యాదను అనుసరించి తన అంతిమ చరణములో వున్నది. నియంత వారికి మరో పెద్ద మహత్వపూర్ణ బాధ్యత మొదటే అప్పగించారు. అది స్థూల శరీరముతో కాక సూక్ష్మ శరీరముతోనే జరుగుతుంది. వర్తమాన శరీరాన్ని వదలుట మరియు నూతన సూక్ష్మశరీరమునందు ప్రవేశించే ప్రచండ శక్తిని పరిచయమివ్వడమనేది ఎలాంటి పని అంటే అది సశక్తమైన ఆత్మ ద్వారానే చేయడము జరుగుతుంది. ఇంతమాత్రానికే నిర్ధారించబడిన "యుగసంధిమహాపురశ్చరణ" లో ఏ విధమైన బాధా కలుగుతుందని ఎవ్వరూ ఏ విధమైన సందేహాలు పెట్టుకోవద్దు. మహాకాలుడే ఈ సంకల్పము చేశాడు, అతడే దానిని సమగ్ర రూపముతో పూర్తి చేస్తాడు. వుజ్వల భవిష్య నిర్మాణము కొఱకు రాబోవు పది సంవత్సరాల వరకు శాంతికుంజ్ యొక్క వర్తమాన సంచాలకులు కూడా అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడము మరియు పనిని ముందుకు తీసుకెళ్ళుటకు వచనబద్ధులే.



## 2. ప్రయోజనానికి తగినట్లుగానే బాధ్యత పెద్దది

హిందీ అఖండజ్యోతి మాసపత్రికకు, అన్య భాషలలో వాటి సంస్కరణలకి ఐదులక్షల మంది నికరంగా సభ్యులున్నారు. అఖండజ్యోతి పాఠకులతో గత 50 సంవత్సరాలుగా సంపర్కము, ఆలోచనలు ఇచ్చిపుచ్చుకొనుట మరియు పరామర్శల క్రమము నడుస్తూనే వున్నది. వారిలో ఎక్కువమంది అనేకసార్లు యాత్రలు చేసి ఇక్కడికి వస్తారు. వారికి ఘనిష్టమైన సంబంధము లభిస్తూనే వుంటుంది. ఈ ఆధారముగా వారిని పరివార్ సభ్యులుగానూ, పరిజనులుగానూ అంగీకరించడము జరుగుతుంది. శిక్షకులు కూడా అభిభావకుల లెక్కలోనికే వస్తారు. గోత్రము, వంశము, పరంపరతో అధ్యాపకుల పరంపర కూడా కలుస్తుంది. ఇంత పెద్ద పరివారము అనాయాసముగా ఎలా కలిసింది? బహుశా పూర్వజన్మలలోని సంచిత సంస్కారముల ద్వారానే ఈ సుయోగము ఏర్పడింది కాబోలు.

మహత్వపూర్ణ ప్రసంగాలలో స్వజనులను, సంబంధీకులను గుర్తు చేసుకుంటారు. వారినే సుఖదు:ఖాలలో జ్ఞాపకము చేసుకోవడము జరుగుతుంది. సహభాగులు కూడా సాధారణముగా వారే వుంటారు. బయటివారు కుతూహలముతో చూడానికే వస్తారు. అందువలన వారితో పెద్ద ఆశలేమీ పెట్టుకోరాదు. మహాభారతములో కృష్ణుని ప్రయోజనము పూర్తి చేయడానికి పంచపాండవులే ముందున్నారు. సిక్కు ధర్మములో కూడా పంచప్యారే ప్రసిద్ధులు. మహాకాలుడు అప్పగించిన నవసృజన బాధ్యత కూడా పెద్దది మరియు అందులో పాలుపంచుకునే వారికి అసాధారణ శ్రేయస్సు కూడా లభిస్తుంది.

అంచేత ప్రతి ఒక్కరి నుండి పెద్ద పెద్ద ఆశలు పెట్టుకోరాదు. ఐదుగురిలో నుండి ఒకరూ వచ్చినా చాలు. ఐదు లక్షల వ్యక్తుల స్థితిని చూస్తూ వుంటే వారిలో ఒక్క లక్షమంది అడుగులో అడుగు వేసి నడవగలిగినా అది చాలా ఎక్కువ. ఇంత మంది సహాయముతో అప్పగించిన బాధ్యత నెరవేర్చబడుతుంది.

మనిషి శరీరము పంచతత్వాలతో నిర్మించబడినది. దీని సంరచన అన్యశరీరధారులకు వలెనే ఉన్నది. ఇందువలన ఇతర ప్రాణులకు వలె శారీరిక దృష్టితో దానియందు పరిమితమైన సామర్థ్యమే కలదు. వుచ్చస్థరీయ మనోబలము కేవలము మనిషికి మాత్రమే కలదు. ఆ బలము కారణముగానే గాంధీగారి లాంటి కేవలము ఐదు అడుగుల రెండు అంగుళాలు, 99 పౌన్ల బరువు గల వ్యక్తి ప్రపంచాన్నే కుదిపివేసే పనులు చేయగలిగారు. బుద్ధుడు, పరశురాముని వంటివారు ఈ కోవకు చెందినవారే.

మనోబలము కొంత శరీరమునందు కూడా కలదు. దాని ఆధారముగానే ఒక హద్దు వరకు ధైర్యాన్ని, కొంత సాహసాన్ని చూపించగలదు. దైవీచేతన విశేష అనుగ్రహముతోనే అసాధారణ మనోబలముతో ప్రవాహదిశను మార్చడము, వాతావరణాన్ని మార్చి దాన్ని కొత్త మూసలోనికి మార్పు చేయడము వంటి పనులు జరుగుతాయి. ఆ వుపలబ్ధి లభించనిచో మానవపురుషార్థముతో కేవలము కొద్దో, గొప్పో పనిని మాత్రమే చేయగలరు. రాళ్ళురప్పలు ఎక్కడ పడితే అక్కడుంటాయి. బంగారము, వెండి వంటి అతి విలువైన వస్తువులను ఖజానాలలో దాచి పెడతారు. శరీరానికి సంబంధించిన



స్వల్ప శ్రమ, పురుషార్థము కొంతవరకు ప్రతివాని వద్ద వుంటుంది. కానీ దాని సహాయముతో కొంత వరకు శరీరావసరాలన్నింటినీ పూర్తి చేసుకోవచ్చును. చెవి సంగీతము మొదలు పనికిరాని ప్రశంసల వరకు అన్నీ వినడానికి ఉవ్విళ్ళూరుతుంది. సుందరమైన, శోభాయమానమైన దృశ్యాలను చూడటానికి కన్నులు ఇష్టపడతాయి. నాలుకకు కొత్త కొత్త రుచులు కావాలి. జననేంద్రియ ప్రవాహము కూడా దాదాపు అధోగామిగానే వుంటుంది. మనస్సును పదకొండవ ఇంద్రియముగా అంగీకరించారు. దానికి వస్తు సంచయమనే తృష్ణ, గొప్పగా ప్రశంసలు కావాలి అనే కోరిక వుంటుంది. ఈ పరిధిలోని పురుషార్థములను శరీరము చేయగలుగుతుంది. కానీ ఏ పురుషార్థములో ఆత్మబలము యొక్క ఆవశ్యకత అవసరమౌతుందో అది దైవీవరదానంగానే ప్రాప్తిస్తుంది. అది పొందుటకు చిన్నపెద్ద కర్మకాండలు, విగ్రహ పూజలు, కానుకలు అందిస్తే లభించదు. దానికి తగిన పాత్రత కావాలి. పాత్ర యొక్క వెడల్పు, లోతు బట్టి దానాలో ఎంత నీరు నింపపడుతుందో తెలుస్తుంది. శరీరము కూడా బయట కళేబరము యొక్క ఇంద్రియజన్య ఆవశ్యకతల వరకు పని చేసి సమాప్తమైపోతుంది. తేజస్వీ ప్రతిభ ఆత్మబలము లేక మనోబలము తోటే సంగ్రహింపబడుతుంది. దానిని పొందడానికి శారీరిక సౌఖ్యము వరకు పరిమితము కాకుండా వుండే పుణ్యపరమార్థము వంటి అభ్యాసాలతో ఆదర్శవాద పురుషార్థము తన ప్రయోజనము సిద్ధింపచేసుకోగలగాలి. అంతరాళ లోతుల నుండి దైవీ అనుగ్రహము వర్షించి ఓజస్వి, తేజస్వి (మనస్వి), వర్చస్వీ స్థాయి ఉపలబ్ధులను పొందగలుగుతారు.

వుండడానికి ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలంటే ఎంత సమయము, ధనము కావాలో అన్న విషయము అందరికీ తెలుసు. అలాంటప్పుడు ప్రపంచాన్ని నూతనముగా నిర్మాణము చేయుడానికి ఎంత మనోబలము, ఎంత శ్రమ, ఎన్ని సాధనాలు కావాలి? దాన్ని లెక్కించడము ఎవరికైనా సరే కష్టము అవుతుంది. ఇంత వర్చస్సు ఏ మనిషి శరీరములోనూ వుండజాలదు. దీని కొఱకు ఈశ్వరీయ ఆత్మబలము, సుసంస్కారము ద్వారా సంచిత మనోబలము చాలా ఎక్కువ పరిమాణములో వుండాలి. ఇది పొందడానికి ఎవరూ కష్టమని అనుకోకూడదు. దీనికి ఆదర్శాలను నిష్ఠగా ఆచరించగలగటము ఒక్కటే చాలు. ఆస్తికత, ఆధ్యాత్మికత మరియు ధార్మికత పట్ల పూర్తి విశ్వాసము వుండి తన విలువ, తన గొప్పతనము తెలుసుకోవాలి. ఏ సామర్థ్యమైతే జన్మతహా లభించిందో దానిని సముచితముగా వుపయోగము చెయ్యాలి.

మానవుని పూర్వ సంచిత సంస్కారాల సంగ్రహము మరియు అవి ఫలించే సమయము హస్తరేఖల మార్పును సూక్ష్మంగా పరీక్షించుట ద్వారా తెలుసుకోవచ్చును. వేలిముద్ర వ్యక్తి యొక్క చేతిరేఖల వలె భిన్నముగా వుంటుంది. దీనిని చక్కగా తెలుసుకున్నవారు మానవుని భావిసంభావనలు, వాటి ఆపుట లేదా ముందుకు సాగించుట, మొదలైనవాటికి సంబంధించిన విషయాలను బాగా తెలుసుకొనగలుగుతారు. అరిష్టాలను ఆపడము, అశుభసంభావనలను తొలగించుటకు ఏ ఏ వుపాయాలు చేయాలి అనే విషయము తెలుసుకోవడము దానికి వుపాయాన్ని వెతకడములో సమర్థులౌతారు.



ఫోటోగ్రఫీ వలన కేవలము ఆకారానికి సంబంధించిన పరిచయమే కాదు, వారి గుణ, కర్మ స్వభావాలను గురించి మొత్తము తెలుసుకోవచ్చు. ఈ వివరాలు వస్తుస్థితిని మాత్రమే చెప్పవు. గడిచిపోయిన సంఘటనల గురించి జరగబోయే వాటిని గురించి కూడా తెలుపుతాయి. సాధారణముగా ఈ లెక్కల చిత్ర విచిత్ర వివరాలు భిన్నభిన్నముగా ఉంటాయి. కాని ఎవరైతే దీనికి సంబంధించిన సూక్ష్మదర్శనము గలిగి ఉంటారో వారు రాబోయే రోజులలో వచ్చే శుభ, అశుభ సంఘటనలను తెలుసుకోగలరు. ఈ ఆధారముతోనే కష్టాలను నివారించుట, తొలగించుటయే కాక సుఖప్రదమైన సంభవాలను ఎక్కువగా లభించే విధముగా మార్గదర్శనము చేయగలరు. **ఏ ఘటనాక్రమము కూడా అనివార్యము లేక బలమైనది కాదు. వాటన్నింటికీ వుపాయాలు, వుపచారాలు కలవు.**

అనేక రోగాలు, అసాధ్యాలు, కష్టసాధ్యాలు, అనుకుంటారు. కానీ వాటికి కూడా వుపాయోపచారాలు లేకుండా వుండనే వుండదు. మానవుడు తన భాగ్యవిధాత అని ఎందుకు అంటారు అంటే అతడు భవితవ్యతతో ప్రేరితుడు అయినా అతనిలో నివారణ, నిరాకరణ ఉపాయములు వెతుకుట, భవితవయతను మార్చగలుగుట, ప్రతికూలతను అనుకూలముగా మార్చగలిగే సామర్థ్య బీజాలు ఉంటాయి. ఈ దృష్టితోనే ఈ సూక్ష్మవిద్యల వుపయోగము కూడా, ఒకవేళ మార్పు సంభవము కాకపోతే అప్పుడు మానవుడు తన భాగ్యచక్రము యొక్క తోలుబొమ్మలాగా తయారవుతాడు కదా!

# 3. కొన్ని అతిరిక్త వివరణలు

21 వశతాబ్ది అనేకానేక సవాళ్ళతో నిండివుంది. నదీప్రవాహమును, గాలిదిశను మార్చటము సహజముగానే జరగదు. మనిషి మాత్రము దానిని సాధించగలడు. అసాధారణ ప్రతిభ కలవాడే ఇది చేయగలడని నిశ్చయముగా తెలుస్తోంది. సాధారణ యోగ్యత కలవారు ఈ విధముగా చేయడము దుస్సాహసము మాత్రమే కాక ప్రమాదభరితము కూడా.

అఖండజ్యోతి పరిజనులు ఇంత పెద్ద సంఖ్యలో ఆకస్మికముగా ఏకత్రితమవలేదు. ప్రత్యేకమైన అభిరుచి, చదివేవారిని, చదివించే వారిని కుతూహలముతో సమావేశపరచి, ఒకే సూత్రముతో బంధించే కారణము కూడా కాదు. దీని వెనుక కొన్ని రహస్యమైన కారణములు పనిచేస్తున్నాయి. గజ ఈతగాడు మాత్రమే లోతైన నీటిలో మునిగి ముత్యాలు తేగలడు. మణిమౌక్తికముల వంటివి గనులలోనే వుంటాయి. వాటిని ఎవరూ వెంటనే త్రవ్వి తీయలేరు. దుర్లభమైన వనమూలికలు బాగా పరిశోధించిన తరువాతనే విశేషమైన క్షేత్రాలలో లభిస్తాయి.

నికట భవిష్యత్తులో ఎంతో మందికి పెద్దపెద్ద భూమికలు నిర్వహించగల సామర్థ్యము అందించబడుతుంది. ప్రతీ పనీ ప్రతిఒక్కరూ చేయలేరు. అతి బరువైన దానిని ఏనుగు వంటి సమర్థప్రాణియే ఎత్తగలదు. చిన్న ఆకారము గల ప్రాణి ఎత్తలేకపోగా అధిక ఒత్తిడి వలన అదే పచ్చడిపచ్చడి అవుతుంది. ప్రతి వ్యక్తికి అన్ని రకాల సామర్థ్యములు వుండవు. రామాయణములో హనుమంతుడు,



మహాభారతంలో అర్జునుడు ఏ పాత్రను నిర్వహించారో దానిని ఆ రోజులలో వున్న మిగతా వారు అంత తేలికగా పూర్తిచేయగలిగేవారు కాదు. మానవుల సామర్థ్యములో సందేహము లేదు. కానీ సంచిత సుసంస్కారములు, ప్రతిభ మరియు తపోసంపద లేకుండా ఎవరైనా ఏదైనా చెయ్యాలనుకుంటే అది జరగదు. ఈ కారణము చేతనే ప్రతీ ప్రయోజనమును తీర్చుటకు పాత్రత కొఱకై అన్వేషణ జరుగుతోంది మరియు ఏ పని ఎవరు చేయుటకు యోగ్యులో వారికే ఆ పని అప్పగించబడుతుంది. సేనాధిపతి పదవికి ప్రతి ఒక్కరినీ నియమించలేము. దానికి బలిష్ఠత, ధైర్యము, కౌశలము, ప్రతిభ మొదలైన గుణాలు పరీక్షించబడతాయి.

రాబోయే రోజులలో విశేషమైన పురుషార్థము చూపించుటకు అవసరమైన అనేకానేక క్షేత్రాలు ఎదురుగా నిలబడివుంటాయి, అవి సాధారణ ప్రజలు చేయలేరు. ఈ సాధారణ, అసాధారణ పనులను యెన్నుకొనుటలో ఇప్పటినుండే శ్రద్ధ వహించాలి. ఒంటరిగా ఎవరూ పెద్దపెద్ద నిర్ణయాలు చేయజాలరు. ప్రతిభావంతులను ఎంచుకోవడమనేది ప్రతిస్పర్ధల యొక్క గీటురాయిపైనే ఆధారపడివుంటుంది. అనేకసార్లు తమ వరిష్ఠతను నిరూపించుకున్న తరువాతనే వారు దుర్గమమైన క్రియా స్థలమును సంబాళించడానికి నియమించబడతారు. మిగిలిన తేలికైన సైన్యాన్ని చిన్న తరహావారికి అప్పగించి ఏదో విధముగా పని జరుపుకొంటారు. రాబోయే రోజులు ఇలాంటి ఎన్నో గీటురాళ్ళు, సవాళ్ళను వెంట తీసుకొని వస్తున్నాయి.

ఈ సందర్భములో అఖండజ్యోతి పరిజనులను పరీక్షించడము

ఇప్పటినుండే ప్రారంభమైనది. ఈ పరివారము సామాన్య వ్యక్తులతో పోలిస్తే అసామాన్యులుగా భావించి ఏకత్రితము చేయబడింది. ఈ రోజులలో అడ్డదిడ్డమైన సాహిత్యములో, దిగజారిన స్థాయికి చెందిన ఎగుడుదిగుడు వ్యక్తులకే ఆకర్షణ వున్నది. వుత్కృష్ఠత యొక్క గొప్పతనము అర్ధము చేసుకోవడములో వుత్సాహము లేకపోగా నచ్చచెప్పినప్పటికీ ఈ తథ్యము వారికి మింగుడుపడుట లేదు. ఈ కారణముగానే వుచ్చస్తరీయ వివేకశీలతను ప్రతిపాదించే సాహిత్యం అమ్ముట, కొనుట అనేది జరుగుటలేదనే చెప్పాలి. ప్రజలకి దానిని బలవంతముగా ఇచ్చినప్పటికీ ఊరికే చదవడానికి కూడా ఇష్టపడటము లేదు. దేనిలో రుచిలేదో దాని కొఱకు ఎవరు సమయము వెచ్చిస్తారు? దీని కొరకు ఎవరు మానసిక కసరత్తు చేస్తారు? అందుకే అఖండజ్యోతిలో ప్రతిపాదించే విషయము గల మిగిలిన పత్రికలు కొద్ది రోజులలోనే ఆగిపోయాయి. ఒకవేళ నడిచినా పాఠకుల సంఖ్య వందలకే పరిమితమై పోతుంది. అది కూడా ప్రకటనలు వేసే పద్ధతి మూలముగా ఏదో విధముగా నడుస్తుంది. అఖండజ్యోతి పాఠకులు ఇంత పెద్దసంఖ్యలో శ్రేష్ఠమైన విషయాలను తెలుసుకొంటూ వుండడము వలన దీనిని మిగిలిన పత్రికలతో పోల్చలేము.

ఈ చమత్కారము అనాయాసముగా జరగలేదు. ఏదో ఒక ఆకర్షణశక్తి తన అయస్కాంత శక్తి ఆధారముగా వారిని వెతికి పరిశోధించి ప్రయత్నపూర్వకముగా ఏకత్రితము చేసింది. దీనికి కారణము సమయానుకూల ఘటనాక్రమం అని అనుకోకూడదు. సంచిత సుసంస్కారములు మరియు వారి విలక్షణతలు ఆకర్షణ



కేంద్రముతో పాటు కలిపి వుంచుతుంది. చెల్లాచెదరైన ఇనుపముక్కలను శక్తివంతమైన అయస్కాంతము ఏ విధముగా ఆకర్షించి, లాక్కొని వచ్చి, ఉచిత స్థానములో ఏకత్రితము చేసి ఒక పద్దతిగా వ్యవస్థీకృతము చేస్తుందో అఖండజ్యోతి పాఠకుల విషయములో కూడా అలానే జరిగింది.

ఈ ప్రసంగములను రాయడము, అచ్చువేయడము అనేది సాహిత్యక్షేత్రానికే పరిమితము అని అనుకోరాదు, ఇది ఒక పెద్ద సైన్యాన్ని నడిపే బలిష్ఠులైన యోధుల సమూహము. అనేక పరీక్షలలో వుత్తీర్ణతను సాధించి ఈ శక్తివంతమైన అక్షౌహిణిలో కలిసారు.

యుగ సాహిత్యపు లోతుల్లోకి దిగి అర్ధము చేసుకోవలసినది ఏమంటే తేన తుట్టిలోకి విశేష సామర్థ్యము గల తేనటీగలు, రాణీ ఈగ అనుశాసనములో పని చేయుటకు లాక్కొని రాబడ్డాయి. అదే విధముగా జన్మజన్మాంతారలనుండీ **ఒకే స్నేహసూత్రముతో బంధించబడివున్న ఆత్మీయ పరిజనులను నిరంతరమూ పరీక్షించడము కూడా జరుగుతున్నది. పరిజనుల యొక్క శక్తి సామర్ధ్యములను గమనించి అప్పుడప్పుడూ కొన్ని ఆదర్శవంతమైన పనులు అప్పచెప్పడము జరుగుతున్నది.** ఇటువంటి వాటి పట్ల సాధారణ మనుషులకు రుచి వుండదు. ఇది దారిలో నడిచే సాధారణ గుంపు కాదు, విశేష వుద్దేశ్యము కొఱకు విశిష్ట పరిజనుల సముచ్చయము అనే సత్యాన్ని ఈ పనులను వారు తత్పరతతో, తన్మయతతో చేయడం నిరూపిస్తోంది.

ఇది 21 వశతాబ్ది యొక్క వుత్కృష్ట ఆదర్శవాద మార్గముపై

యుద్ధస్థాయిలో పోరాడుటకు సిద్ధమైన వీరుల పరివారము అనేది స్పష్టము. వారికి శిక్షణ చాలా కాలమునుండి ఇవ్వబడుచున్నది. పత్రిక 52 సంవత్సరములనుండి ప్రచురింపబడుతున్నది. దీని పాఠకులలో ఎక్కువభాగము ప్రారంభము నుండి ఇప్పటివరకు మిషనుతో ధృఢముగా కలిసివున్నారు. ప్రశిక్షణను ఏకాగ్రతతో పొంది వున్నారు. వుత్కృష్ట ఆదర్శవాదపు ఆలోచనలను నిరంతరము త్రాగుతూ వుండటము వలన వారి నరనరాలలో జీర్ణించుకొని పోయింది.

అఖండజ్యోతి యొక్క శాశ్వత చందాదారులవడమనేది వారు 21 వశతాబ్దితో కలిసివున్న వుజ్వల భవిష్యత్తుతో ఎక్కడో ఒకచోట దగ్గర సంబంధము కలిగివున్నారు అనేందుకు ప్రత్యక్షప్రమాణము. వారు సామాన్య జనులకు అనుకరణీయులుగా, అభినందనీయులుగా పనులు చేయవలసివుంటుంది.

పరిజనుల చిరునామాతో పాటు మూడు దివ్యమైన ఆధారాలను తీసుకోవాలి - 1. పుట్టినరోజు, ప్రదేశము, సమయము 2. ప్రస్తుతసమయపు ఫొటో 3. హస్తరేఖల ముద్ర. ఈ మూడింటిని ఎవరికీ భవిష్యత్తును గురించి చెప్పేందుకు తీసుకొనుటలేదు. దీని వుద్దేశ్యము ఈ ఆధారముగా పరిజనుల విశిష్టతను పరీక్షించి వారు ఎప్పుడు ఏమి చేయాలో దానికి తగిన మార్గదర్శనము ఇవ్వాలని. దీనితో పాటు విశేష ప్రయోజనాలప్పుడు స్వయముగా మా యోగదానము కూడా ఇవ్వడము జరుగుతుంది. దానివలన సమస్యలు సరళముగా తీరిపోయి, సుసంభావనలను ఇంకా వుత్సాహముతో ముందుకు తీసికెళ్ళబడుట సంభవమౌతుంది.



## 4. దైవీసహాయము కూడా అపేక్షితమే

మనిషి పురుషార్ధము, జ్ఞానము, తెలివితేటలు మొదలైన మహత్వములను కలిగివున్నాడు. బహుశా వాటి ఆధారముగానే ఎత్తుకు ఎదిగి, అవి లేని కారణముగా కిందికి పడిపోతాడు, కానీ అప్పుడప్పుడూ ఇతరుల సామర్ధ్యముతో బండి లాగబడుతుంది. కష్టాల ఒత్తిడి తేలిక అవుతుంది. అప్పుడప్పుడూ మాత్రమే ఇలా జరుగుతుంటుంది. ఎవరివైనా వృత్తి, వ్యాపారములు ధనాభావము వలన ఆగిపోతే బ్యాంకులు మొదలైన వాటినుండి తాత్కాలిక సహాయము లభించి ఆగిపోయిన పని నడుస్తుంది. తీసుకున్న ఋణము వడ్డీతో సహా చెల్లించివేయబడుతుంది.

2. మిత్రులు, సహాయకులు, సంబంధీకులు కూడా అప్పుడప్పుడూ ఇటువంటి సహాయాలు చేస్తూ వుంటారు. వాటిని గురించి ముందుగా ఎటువంటి ఆశ, సంభావన కూడా వుండదు. దైవీఅనుగ్రహానికి చేప్పేదేముంది? ఎప్పుడైనా వ్యాపారము వల్ల అకస్మాత్తుగా ఏదైనా ఒక గొప్ప లాభము లభిస్తే, లాటరీ లాంటిది తగిలితే, ముందుగా ఏ ఆశ వుండని లాభాలు చేతికందుతాయి. ఎప్పుడైతే వరదానం ఫలిస్తుందో అప్పుడు దాని లాభం విద్య, పౌరుషం మొదలైన వాటికంటే కూడా అధికంగా లభిస్తుంది. వారసత్వరూపములో లేదా దాన దక్షిణ రూపములో లభించే వుపలబ్దులు కూడా దైవీ సహాయముగా లెక్కించవచ్చు.

పురుషార్ధము లేక దైవీ అనుగ్రహము లభించుట-రక్షింపబడుట మరియు దురుపయోగము వలన నష్టపోవుట వంటి పరిస్థితులు

మానవునికి అనేకసార్లు ఎదురవుతూ వుంటాయి. ఇదే పరిస్థితి కష్టాలు, ఆపదల నుండి రక్షించుకొనే విషయములో కూడా వుంటుంది. ఒక్కోసారి ఎంతో ప్రయాసతో శ్రమపడవలసి వస్తుంది. చాలా సార్లు ఏ విధమైన ప్రయాస లేకుండా లేక స్వల్ప ప్రయత్నముతోనే పెద్ద లాభములు హస్తగతమౌతాయి. కాలం అనుకూలముగా లేకపోతే అన్నీ తిరగబడిపోయి, చేసిన కఠిన పరిశ్రమ, ఉపయోగించిన తెలివితేటలు కూడా పనిచేయవు. చాలాసార్లు ఆశించిన దానికి విపరీత దిశలో ఫలితము ఎదురవుతుంది. రైతు వ్యవసాయము చేస్తే ఒక విత్తనానికి బదులుగా 100 విత్తనాలు వుత్పన్నము కావాలి కానీ చాలాసార్లు అతివృష్టి, అనావృష్టి, వడగళ్ళు పడటము, వణికించే చలి వంటి ఇబ్బందులు మధ్యలో ఎదురవుతూ వుంటాయి. అప్పుడు లెక్కలు తారుమారవుతాయి. కొన్నిసార్లు పూర్తిగా తిరగబడిపోతాయి. పందెము సరిగ్గా పడితే ఆశించని, నమ్మదగని విజయము లభించవచ్చు. అయినప్పటికీ సాధారణ నియమమునకు భిన్నముగా ఎప్పుడైనా అలా జరిగితే దానిని అసంభవము అని కూడా చెప్పలేము.

అపవాదములు తక్కువగా వుండవచ్చునేమో కానీ అవశ్యము వుండి తీరుతాయి. ఈ విధముగా సాధారణ నియమాలకు భిన్నముగా వున్న వాటిని దైవీకృప లేదా అనుగ్రహము అనే పేరుతో పిలుస్తాము. అకస్మాత్తుగా జరిగే పరిణామాలకు భాగ్యము లేదా కలిసి వచ్చిన కాలము అంటారు. ఏ పిల్లవాడైనా ధనవంతుల ఇంట జన్మించడము మరియు అనాయాసముగా అంతులేని ధనరాశికి యజమాని కావడము అనేది ఏ సిద్ధాంతాల మీద ఆధారపడిలేదు. దీనిని భాగ్యోదయము అని చెప్పవచ్చు. ప్రపంచములో ఇటువంటి వారు



కూడా అనేకమంది మనుషులున్నారు. వారికి ప్రారంభంలో చదువులో, సంపదలలో, పరిస్థితులలో ప్రతికూలతలే వుండేవి, కానీ ఒకటి తరువాత ఒకటిగా సుయోగాలు లభించడము చేత వారు అసాధారణమైన పనులలో మరియు పరిశ్రమలలో ఒకదాని తరువాత ఒకటిగా సాఫల్యములు పొందుతూ చివరికి సౌభాగ్యవంతుల కోవలోకి చేరారు.

దుర్ఘటనలు, ఆపదలు, హాని, ప్రతికూలతలు అప్పుడప్పుడూ వచ్చి పడుతూవుంటాయి. వాటిలో ప్రత్యక్షంగా ఏ దోషమూ కనిపించనప్పటికీ, తెలియని విధముగా ఎక్కడనుండో ఎందుకో ఇటువంటి కష్టాలు వచ్చి పడుతూ వుంటాయి. అంతా సర్వనాశనమైపోతుంది. సరిగ్గానే జరుగుతుందనుకుంటున్న పని చెడిపోతుంది. ఇటువంటి ఘటనాక్రమములను దౌర్భాగ్యము, దైవీప్రకోపము, పూర్వసంస్కారాలు, భవితవ్యత వంటి పేర్లతో చెప్పుకుని మనసును కుదుటపరచుకోవడము జరుగుతుంది. వాస్తవంగా ఈ ప్రపంచములో అనాయాసము అనే పేరుతో ఏ వస్తువూ లేదు. సృష్టి నియమాలు చాలా ధృఢమైనవి. అయినప్పటికీ అపవాదాల వంటివి ఆకస్మికముగా వస్తుంటాయి. దాని వెనక కూడా కొన్ని కారణాలుంటాయి. అవి మనకు తెలియకపోవచ్చు. అసలు మనకు చాలా విషయాలు తెలియవు, అయినా అవి అనాయాసముగానే జరిగిపోయాయి అంటే కుదరదు. ఎవరు అసలైన తండ్రి? దీన్ని గురించిన సరైన సమాచారము ఎవరకి వారికే తెలియదు, కానీ దీనికి సంబంధించి తల్లి చెప్పే మాటలను ప్రామాణికముగా గుర్తిస్తాము. ఇందుకు మరో దారి లేదు కూడా.

ఆకస్మిక లాభము, ఆకస్మిక నష్టముల వెనుక తిరగబడిన భాగ్యచక్రమే వుంటుంది. కానీ దీని వెనుక కూడా కొన్ని నియమాలు నిర్ధారణగా పనిచేస్తాయి. పూర్వజన్మలలోని సంచిత సంస్కారాలు సమయానుకూలముగా ఫలిస్తూ వుంటాయి. దీని సముచిత విధానము తెలియక చాలామంది భాగ్యం అని చెప్పేస్తుంటారు. ప్రపంచంలో ఇంకో విధానము కూడా వుంది. దానినే వుదార,అనుదానాలు అంటారు. ఆకస్మిక సహాయములు ఈ కోవలోకే వస్తాయి. ఎవరి దగ్గరైనా వుండవలసిన దానికంటే ఎక్కువ డబ్బు వుంటే వారు దానిని బ్యాంకులో వేస్తారు. నియమిత కాలము తరువాత అది వడ్డీతో సహా తిరిగి లభిస్తుంది. జమచేయడానికి, తీసుకోవడానికి కాలావధి చాలా వుంటుంది కానీ అది ఒక నియమిత వ్యవస్థల మీద ఆధారపడి వుంటుంది.

ప్రపంచంలో పుణ్యఫల భాండారము విరివిగా వుండే కొన్ని ఆత్మలు కూడా వుంటాయి. ధనాన్ని ఇంట్లో పెట్టుకోవడము ప్రమాదము అని దాన్ని సురక్షితముగా, నిశ్చింతగా వుంచేందుకు బ్యాంకులో వేస్తారు. పుణ్యపరమార్ధములు కూడా ఇటువంటివే. వీటిని వుదారచిత్తులు అవసరమైన వారికి ఇస్తూ వుంటారు. ఇందులో రెండు రకాలైన లాభాలున్నాయి, ఒకటి ఎవరి పని ఆగిపోయిందో వారికి పని జరగడము, రెండు ఎవరు నిల్వచేసుకొని వున్నారో వారికి అవసరాన్ని బట్టి తిరిగి లభించడము జరుగుతుంది. ఏ ఆధారముతో బ్యాంకులు, షేర్ల వ్యాపారము నడుస్తుందో ఆ ఆధారముతోనే ఈ పుణ్యపరమార్ధాల, దాన-అనుదానాల క్రమం కూడా నడుస్తుంటుంది. అనుదానము మొదలైనవి వాని చక్రము కూడా ఈ ఆధారము పైనే నడుస్తుంది.



21 వశతాబ్దములో జంట కార్యక్రమాలు బాగా జరుగుతాయి. మొదటిది పూర్తిగా వ్యాపించియున్న అవాంఛనీయతలు తిప్పి ఆవరించిన సంకటాలను తొలగించగలగాలి. రెండవది నవనిర్మాణ దృష్టితో చాలా చేయవలసివుంది. నష్టమును పూరించడానికి విశాలమైన కార్యక్రమాలు చేయవలసి ఉంటుంది. దీనికి కూడా ధనము, సాధనాసామాగ్రి అవసరము. ఈ సృజన కార్యక్రమము చేయడానికి, ఇబ్బందులు ఎదుర్కొనడానికి శక్తివంతులైన యోధులు ముందు వరుసలో నిలబడి వుంటారు. ఈ రెండు ఉద్దేశ్యములు ఈ వ్యక్తుల క్రియాకలాపాల వల్ల జరుగుతాయి. శ్రేయస్సు లభించిన వారే ఈ పని అంతా చేయవలసిన అవసరము లేదు. యుద్ధరంగములో యుద్ధము చేసేది సైనికుడే. అతనికి వాహనాలు, ఆయుధాలు, ఆహారం అన్నీ లభిస్తూ వుంటాయి. అవన్నీ ఆ సైనికుని సొంతంకాదు. సంచాలకులే ఇవన్నీ ఏర్పాటు చేస్తారు.

రాబోయే రోజులలో భయంకరమైన వుత్పాతములు తొలిగించ బడాలి. ఆవరించివున్న లేమి అనే భయంకరస్థితిని ఓడించాలి. ఈ పనులను సక్రియమైన పరిజనులు కటిబద్ధులై చేస్తారు. కానీ ఈ ప్రయోజనాల కొఱకు ఎంత శక్తి, తెలివితేటలు, సాధనాసామాగ్రి కావాలో అంత ధనము ఒక్కసారి నేరుగా చేతికి అందదు. బ్యాంకు వంటి ఒక సమర్ధ మాధ్యమము ద్వారా అప్పు తీసుకోవలసి వుంటుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. నిర్మాణము చేసే కాంట్రాక్టర్లకి వారికి ఇవ్వబడినది మాత్రమే అందజేయబడుతుంది. కాని పనికి కావలసినంత లక్షలలో, కోట్లల్లో ధనము వడ్డీతో సహా సూత్ర సంచాలకులే ఏర్పాట్లంతా చేస్తారు.

# 5. భగవానుని యొక్క విశేష అనుగ్రహం మరియు అనుదానముల వుపలబ్ధి

జడమనే పంచతత్వాలతో శరీరము తయారైంది. చేతన అందులో ప్రాణరూపములో వుంటుంది. అది వెళ్ళిపోగానే ఈ పంచతత్వాలతో తయారైన గూడు నిర్జీవమై మిగిలిపోతుంది. దాని కొఱకు ఏదన్నా చేయడము అలా వుంచి దానిని రక్షించుకోవడము కూడా కుదరదు. వెంటనే కుళ్ళడము మొదలుపెడుతుంది మరియు జంతువులకు ఆహారముగా మారి తన రూపాన్నే పోగొట్టుకుంటుంది. ప్రాణమున్నప్పుడే ఎవరినైనా జీవితుడు అంటారు. జీవనము వాయువు వలె వ్యాపకము మరియు అనంతము. ఊపిరితిత్తులలో ఎంత చోటువుందో అంత మాత్రమే వాయువును గ్రహిస్తుంది. శరీరము-కళేబరముల సంబంధములో కూడా ఇదే పద్ధతి వుంటుంది. శ్వాస తీసుకొనేటప్పుడు ఎంత అవసరమో అంతే తీసుకొనబడుతుంది. మిగిలినది అనంత ఆకాశములో నిండి వుంటుంది. దానిని అధికముగా గ్రహించే కళలో ప్రావీణ్యులైనవారు దానిని ప్రాణాయామముతో ఎక్కువగా స్వీకరిస్తారు మరియు అవసరమైనప్పుడు విశేష సమయములయందు వుపయోగించుకుంటారు. ఇలాంటివారినే "ప్రాణవాన్" అని అంటారు. ఇలా కూడబెట్టడముతో తనకు, ఇతరులకు కూడా వీరు మేలు చేస్తారు.

ఎంత పరిమితిలో ప్రాణశక్తి విద్యమానమై వుంటుందో అంతవరకే శరీరబలము వుంటుంది, కానీ ఎవరు ఆశ్చర్యజనకమైన,



అద్భుతమైన, అసాధారణమైన పనులు చేస్తారో వారి చేతన (ప్రాణ శక్తి) విశేషముగా సక్రియమై చమత్కారములు చూపించే స్థాయిలో పనులు చేస్తూ వుంటుంది. శరీరము మనిషి నిర్మితము. అది స్త్రీ, పురుషుల యొక్క గుణసూత్రాల మాధ్యమముతో వికసిస్తుంది. కానీ ప్రాణము దేవత. అది అనంతపరిమాణములో విశ్వబ్రహ్మాండమంతా నిండివుంది. అది తన వర్గముతో కూడి అసాధారణ పరిమాణములో ఏకత్రితము కూడా అవుతూ వుంటుంది, ఒకరినుండి మరొకరిలోకి ప్రవేశించి తన దివ్యమైన సామర్థ్యమును అందిస్తుంది. ఇలాంటి ప్రయోగాలు శక్తిపాతము అనే పేరుతో చెప్పబడతాయి. ఛాయాపురుషసాధనలలో కూడా ఇటువంటి విశేష కర్తృత్వము చూడబడుతుంది. చనిపోయిన తరువాత అతని స్వతంత్ర అస్థిత్వము భూతప్రేతాల రూపములో నిలిచివుంటుంది. జీవించివున్నప్పుడు కూడా అతీంద్రియ సామర్థ్యముల రూపములో అతని చమత్కారపు గారడి చూడబడుతుంది. ప్రాణయోగ అభ్యాసముతో ఇతడు శరీరమునుండి బయటకు వచ్చి కూడా సుషుప్తి, తురీయ, సమాధి మొదలైన వాటిలో తన శక్తినుండి శారీరిక సాధనాలు లేకుండా తన ఉనికి, సశక్తమైన విశేషతలను చూపించగలడు.

ప్రాణము సత్తాను హస్తాంతరణ కూడా చేయవచ్చు. ఎవరైనా సమర్థుడైన వ్యక్తి తన దివ్యసామర్థ్యములోనుండి కొంత భాగాన్ని ఇతరులకిచ్చి వారికి సహాయపడతాడు. ఆదిశంకరాచార్యుల కథ ప్రసిద్ధిచెందినదే, దాని ప్రకారము ఆయన కొంత సమయము తన శరీరము నుండి బయటకు వచ్చి ఇంకొక శరీరమునందు ప్రవేశించి

చాలా కాలము గడిపారు.

ఇతర విశిష్టశక్తులు కూడా మనిషితో పాటు తమ సామర్థ్యాన్ని జోడించి వారి శరీరము ద్వారా తమ అభీష్ట ప్రయోజనాలను పూర్తి చేస్తూండడము కూడా కలదు. కుంతీపుత్రులు మానవశరీర ధారులైనప్పటికీ కూడా వారు విశిష్ట దేవతల అంశలు. వారు ఆ స్థాయిలోనే పనిచేసేవారు. మానవశరీరముతో చేయలేని పనులు వారు చేసేవారు. రామాయణ కాలములో హనుమంతుడు, అంగదుడు మొదలైనవారి పరాక్రమమును కూడా ఇటువంటి దైవీసంపదగానే భావించాలి. మానవశరీరధారి, సామాన్య ప్రాణము కలవారు ఇటువంటి పనులు చేయలేరు. అవతారసత్తాయే మానవశరీరముల ద్వారా తన విశేషమైన పనులు చేసి " యదాయదాహి ధర్మస్య" అనే ప్రతిజ్ఞను నెరవేరుస్తుంది.

భగవానుడు ఎవరినైతే విశేష కార్యాలకు ఎన్నుకుంటాడో, నియమిస్తాడో వారిలో ఈ దివ్యప్రాణము అధిక పరిమాణములో వుంటుంది. దాని ఆధారముతోనే వారు నరవానర పరిధినుండి పైకెదిగి ఆలోచించుట, సాహసించుట, ఆదర్శాలను నిలుపుటలో సమర్థులౌతారు. భూబంధనాలలో బంధించబడిన సామాన్య మానవుడు ఆ విధముగా ఆలోచించలేడు. ఆ దివ్యమైన ఆదర్శాలను పాటించలేడు. దైవీప్రయోజనాలను సిద్ధింపచేయుగల విశిష్ట ఆత్మబలము, మనోబలము వారికి ఉండదు. చిన్నచిన్న విఘ్నాలే వారికి గొప్ప పర్వతాల వలె కనిపిస్తూ వుంటాయి. ఎప్పుడైనా ఏదైనా చేయవలసి వస్తే భయభీతులగుట, అనర్థాన్ని శంకించుట జరుగుతుంది. పిరికితనం



ఎక్కడినుండి పరిగెత్తి వస్తుందో తెలియదు, ఎప్పుడో చేసిన ప్రతిజ్ఞలను, తీసుకున్న సంకల్పాలను మరచిపోతారు.

దైవీ అనుగ్రహానికి సంబంధించి ప్రజలలో విచిత్రమైన కల్పనలు వున్నాయి. వారు అనాయాసముగా కాని, సామాన్యపురుషార్థము లభ్యమైన వాటిని కూడా దైవీ అనుగ్రహముగానే భావిస్తారు. చిన్న కోరికలను తీర్చుకోవడానికే వారు పరిమితమవుతారు. దానినే వారు దైవీఅనుకంపగా భావిస్తారు. ఆత్మబలము, ఆత్మవిశ్వాసము లేకపోవుటవల్ల పొందినది పురుషార్థానికి ప్రతిఫలమని తలచరు. మనస్సు తృప్తిపడదు. వారికి ప్రతి సఫలత దైవీ అనుగ్రహముగానూ, ప్రతి అపజయము దైవీ ప్రకోపంగానూ తోస్తుంది. ఇటువంటి దుర్బలులను వదిలేస్తే యథార్థము బోధ పడుతుంది. ఎప్పుడైతే మనిషి ఆదర్శవంతమైన, అనుకరణీయమైన, అభినందనీయమైన పనులు చేయడానికి వుత్సాహముతో, కోరికతో నిండిపోతాడో అపుడు అసాధారణమైన అడుగులు ముందుకు వేస్తాడు. రావణుని సభలో అంగదుడు పాదం కదపగలగడం కూడా అసంభవమనిపించింది. సాధారణనాగరికునికి ప్రతిపనీ అసంభముగానే తోస్తుంది. ధైర్యవంతులు, ఆదర్శవంతులు నిత్యం ప్రతిరోజు ఆచరించే చాలా తేలికైన పనులు, చిన్నచిన్న త్యాగాలు కూడా పర్వతము ఎత్తినంత బరువుగా అనిపిస్తుంటాయి.

ఆదర్శవాద దిశలో సాహసముగా అడుగులు వేయడమే దైవీఅనుగ్రహానికి చిహ్నము. ఆ ప్రయాసలో వచ్చే కష్టాలను నవ్వుతూ

భరించడము ఆదర్శాలను పాటించుటలో సాహసాన్ని ప్రదర్శించుట భగవానుని అనుగ్రహమే. పిరికివారికి పనికిమాలిన వారికి ఇది పర్వతంలాగా భారమైనదిగా వుంటుంది. ఎవరిలో మనోబలము ఎక్కువగా వుంటుందో వారికిది ఆటలాగ వుంటుంది. ఎవరిమీద భగవానుని ప్రాణచేతనా అనుకంప వర్షిస్తుందో, వారికి ఒకే ఒక వరదానము లభిస్తుంది. ఇలాంటి సత్కర్మలు చేసే సాహసము, వుత్సాహము లభిస్తుంది. వారు ఎల్లప్పుడూ అనుకరణీయమూ, అభినందనీయమూ అయిన పనులు చేస్తూవుంటారు. ప్రపంచంలో ఎక్కడ అవాంఛనీయత అనౌచిత్యము కనిపించినా అక్కడ పోరాడేందుకు శౌర్యసాహసాలు వుప్పొంగుతుంటాయి. వాటిని క్రియాన్వితము చేయకుండా వ్యక్తి శాంతముగా కూర్చోలేడు.

21 వశతాబ్దిలో ఇటువంటి ప్రతిభలు సర్వత్రా వుప్పొంగుతుంటాయి. వారి గత పనులు చూస్తే నిరాశే కలుగుతుంది. వారినుండి ఎంతో మంది పైకి వచ్చి తమను తాము ధన్యులుగా మార్చుకుంటారు. తమ చుట్టూ ఉన్న వారిని దాటి ముందుకు ముందుకు వెళతారు, వారిని ఉద్ధరిస్తారు. ధనము, సంతానము, ఆరోగ్యము, గొప్పతనములను చెడ్డవారు కూడా తమ విధానాలతో ఆర్జించగలరు. కాని ఎవరి మీద భగవానుని అనుకంప వర్షిస్తుందో అతడికి పరమపిత కృపాదృష్టితో తన వుచ్చస్తరీయ ప్రాణము యొక్క ఒక భాగమును ప్రసాదిస్తాడు, దాని ఆధారముతో నర-వానరుని నుండి నర-నారాయణునిగా మారే అవకాశము లభిస్తుంది.



## 6. పాత్రత యొక్క తాత్కాలిక ఆవశ్యకత

పరమాత్మ, ప్రకృతి మానవమాత్రునికి అసాధారణమైనవి చాలా ఇచ్చాడు, వాటి ఆధారముగానే అతడు సుఖసౌభాగ్యములను, ప్రగతిని స్వయముగా పొందుటతో పాటు ఇతరులకు కూడా సహాయపడుటకు వీలవుతుంది, కానీ మానవుని దుర్బుద్ధి లేక మాయ ఏమని చెప్పినా అది పెడత్రోవ పట్టి, దాని ప్రభావము వల్ల సుఖ-సౌభాగ్యముల స్థానములో అతడు తన చేతులతో తానే ఇతరులకు సమస్యలను తెచ్చి వారిని అపహాస్యము పాలు చేస్తాడు. లాలస, వాసనలు మరియు అహంకారముల చక్రములో మనిషి ఇరుక్కుని దయనీయస్థితికి చేరుకుంటున్నాడు.

ఈ స్వనిర్మిత దుర్గతిని దాటుట ఎలా? కింద పడుట ఎవరికైనా సులభమే, కానీ పైకి లేవడానికి కేవలము తన పురుషార్థమే సరిపోదు, సమర్ధుని సహాయము అవసరమౌతుంది. ఈ సహాయము కూడా ఎవరినుండీ అకస్మాత్తుగా ప్రతిఫలము ఆశించకుండా వుచితంగా లభించదు. అప్పు ఇచ్చిన తరువాత సమర్ధసత్తా కూడా వానినుండి కొంత ఆశిస్తుంది. వుచితముగా ఇక్కడ ఎవరికీ ఏమీ లభించదు.

పాత్రత యొక్క నియమాలు మనిషి మీద మూడు విధాలుగా పనిచేస్తాయి - 1. వుత్సాహము మరియు స్ఫూర్తి నిండిన శ్రమశీలత. 2. తన్మయత, తత్పరతతో కూడిన అభిరుచి 3. వుత్కృష్టత కొఱకు లోతైన శ్రద్ధ మరియు ప్రబలమైన వాంఛ. ఈ మూడు కలిసిన సమ్మిళిత రూపము ఎక్కడ కనిపిస్తుందో, అక్కడికి సఫలత కొరకు పరిగెత్తి

వెళ్ళగలుగుతాము. పాత్ర వుంటే నీటితో కాకపోయినా, గాలితో తప్పక నిండుతుంది, ఖాళీగా వుండనే వుండదు. ఇటువంటి వారి మీదనే ఈశ్వరుని అనుకంప వర్షిస్తుంది. ఎవరైతే నిర్ధారిత ప్రతిస్పర్ధలలో గెలుస్తారో వారే వున్నత పదవులలో నియమింపబడతారు.

**ఈశ్వరునికి అందరూ సమానులే, అందరూ ప్రియులే; ఎవరైతే అధిక శ్రమ చేసి తమ యోగ్యతను చూపించారో, వారిపట్ల అన్యాయము చేయబడదు. ఎవరైనా పెద్ద పరిశ్రమల నిర్మాణము త్వరత్వరగా పూర్తిచేయాలనుకుంటారో వారు సుయోగ్యులైన, అనుభవజ్ఞులైన అధికారులను అధికసంఖ్యలో నియమించుకుంటారు. నిష్ణాతులైన ఎక్కువమంది పనివారిని వెతికి నియమించుకోవాలి. రాబోయే రోజులలో ఇదే జరగనున్నది.**

ప్రతిభావంతుడైన వ్యక్తి ఎక్కడ పడితే అక్కడ తిరుగుతూ వుండదు. గుణవంతులు, ప్రతిభావంతులు ఎప్పుడూ ఖాళీగా ఉండరు. ఇది అత్యవసర పరిస్థితి. ఇప్పుడు అవసరము పనివాళ్ళది కాదు, నిర్మాణకర్తలది. వారు తమ మంచి భవ్య భవంతులను సకాలములో పూర్తి చేయాలని తహతహలాడుతున్నారు.

భక్తుడు భగవానుని నుండి ఎల్లప్పుడూ అనుగ్రహాన్ని వాంఛిస్తూ వుంటాడు. కానీ ప్రస్తుత సమయము ఎలా వుందటే నిర్మించేవారు మిక్కిలి అశాంతితో సత్పాత్రుల కొఱకు అన్వేషించవలసి వస్తున్నది. పని నియంతదే కానీ ఆగిపోయింది. ఆయనకే తొందరగా వుంది. ఈనాడు వున్న కుళ్ళిన, చెడిపోయిన పరిస్థితులు ఎక్కువ రోజులు వుండటానికి వీలులేదు. మార్పులలో పెద్ద పెద్ద పాత్రలను పోషించే



సత్పాత్రులు, వేగముగా అన్వేషించబడుతున్నారు. విశేష అనుదానములు, కానుకలు కూడా వారికి ఆలశ్యము చేయకుండా లభించనున్నవి. సాధారణ స్థాయి వ్యక్తుల మొదలు ప్రతిభావంతుల వరకు ఈ అభినవసృజన యందు భావపూరితమైన యోగదానమునిచ్చుట కొఱకు సముచిత అనుదానములు వుదారతాపూర్వకముగా ఇవ్వబడుచున్నవి.

సాధారణ మరియు సగటు వ్యక్తి కూడా సామాన్యమైన వేగముతో మెల్లిగా ప్రగతి పథాన ముందుకు సాగుతూ ఉంటే వుజ్వల భవిష్యత్తు యొక్క స్వప్నము సాకారమగుట చూడగలము. ప్రతిభావంతుల సమూహాము వేరుగా వున్నది. వారి యందు శారీరిక స్ఫూర్తి, మానసిక సాహసము, అంత:కరణలో వుత్సాహము నిండివుంటాయి. వారు పరిస్థితుల దృష్ట్యా సామాన్యులనిపించినా అద్భుతాలను చేయగలరు. హీనమనోబలము కలిగిన యువకులు, బలవంతులు కూడా చేయలేనిది జటాయువు వంటి వారు తమ ఆదర్శవంతమైన వుత్సాహము ఆధారముగా చేయగలుగుతారు. ఇటువంటివి ఎల్లప్పుడూ స్మరించబడతాయి. వంకరటింకర శరీరము గల అష్టావక్రుడు ఎటువంటి ఇతిహాసము రాశాడంటే దానిని స్మరిస్తేనే మనస్సు ఉల్లాసముతో నిండిపోతుంది. లక్ష్మీబాయివంటి స్త్రీలు ప్రత్యర్థులకు తన పౌరుషాన్ని రుచిచూపించి మట్టికరిపించారు. భామాషాహీకున్న కొద్దిపాటి సంపద రాణాప్రతాపునికి ఓటమికి బదులు గెలుపును సాధించిపెట్టింది. ప్రపంచము ఇటువంటి ప్రతిభల యొక్క గాథలతో నిండివున్నది.

సాహిత్యము, కళ, ఏకాగ్రమైన మనస్సు, సంఘటన, సునియోజనము వంటి ఎన్నో గుణాలు మానవునిలో వున్నాయి. వాటిలో కొంత భాగమును వుపయోగించినా వ్యక్తిగతముగానూ, సామూహిక క్షేత్రాలలోనూ ఆశ్చర్యకరమైన చమత్కారాలు సాధించవచ్చు. వీరిలోకి అధిక సాధనా సంపన్నులు కూడా వస్తారు. సాధారణ ప్రజలతో పోలిస్తే వీరిలో చాలా అధిక వుపలబ్దులు ఉండవచ్చు. అనేకమంది బహుముఖీ ఆవశ్యకతలను పూర్తి చేయగల ఉత్పాదనలను ధనికులు ప్రోత్సహిస్తారు, తగిన కార్ఖానాలు నిర్మిస్తారు. లాయర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు, వైజ్ఞానికులు మరియు బుద్ధిజీవులు మొదలైన వారు తమ కళాకౌశలముతో ఎంతెంత పెద్ద సాఫల్యాలను పొందుతారంటే అవి సాధారణ ప్రజల ఊహకు కూడా అందవు. గాయకులు, వాదకులు, కళాకారులు కీర్తిని, ధనమును ఎంతగా సంపాదిస్తారంటే సాధారణ ప్రజలకు అదేదో వరదానములాగా అనిపిస్తుంది. ఎంతోమంది విశ్వాసపాత్రులైన ప్రతిభావంతులుంటారు. వారు తమ చేతిలోకి తీసుకున్న పనిని సఫలత యొక్క వున్నత శిఖరాలకు చేరుస్తారు.

విభూతివంతులు కూడా కేవలము కోరికల కొరకు, తృష్ణ, అహంకారము, సంకీర్ణస్వార్ధపరత కొఱకు, పనికిరాని ప్రయోజనాలకు తమ సంపదను వృధా చేస్తూ వుంటారు, దానినే కనుక లోకకళ్యాణము కొఱకు అంతే పౌరుషముతో వినియోగిస్తే ఎంతో చేయవచ్చు, దానితో వారి కీర్తిగాధ చిరకాలము కీర్తింపబడుతుంది మరియు వారిని అనుసరించి ఎంతో మంది ఆదర్శములను అనుసరించేవారిగా



మారుతారు.

భగవంతుడు ఎవరికైతే సద్బుద్ధి, సత్ప్రేరణ మరియు సాహసములను ప్రసాదిస్తాడో వారు వాటిని విలాసాలకు, అహంకారానికి, మోహజనితమైన వాసనలను తీర్చుకోవడానికి కాకుండా అనేకమంది ప్రేరణనిచ్చి ఆ మార్గములో నడిచే విధముగా మహాప్రయోజనాలకి ఉపయోగించారు. అప్పుడు ఆ సముదాయము యొక్క క్రియా కలాపాలు ఎంత పెద్దవిగా వుంటాయంటే అవి ఊహిస్తేనే ప్రజల హృదయాలు పులకరించి వారుకూడా అనేకమందికి మేలు చేయాలని కటిబద్ధులై రంగంలోకి దిగుతారు. ప్రజలు సామాన్య పరిస్థితులలో సామాన్య సాధనాలతోనే ఇంత పెద్ద పనులు చేసి చూపిస్తూంటే ఎవరి వద్ద సాధనాలు, శక్తి, సంఘటన, మనోబలము, తెలివితేటలు అన్నీ కలవో వారు అత్యంత వుచ్చస్తాయిలో పనిచేయలేరనుట జరగదు.

మనిషిలోని స్వార్ధము, పిరికితనము, సంకీర్ణత మొదలైనవి శాపాలవంటివి. వారు సమర్ధులు అయినప్పటికీ కాస్త కూడా చేయక కష్టాలు, బాధలు వంటి సాకులు చూపిస్తుంటారు. గీతాకారుడు ఇలాంటివారిని గురించే ధిక్కరిస్తూ ఇలా అన్నాడు. ''క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠపరంతప''. హృదయము యొక్క ఈ క్షుద్రత, కృపణత నుండి ఎవరైతే తమను విడిపించుకోగలిగారో వారికి ఆదర్శవాదీయ వుదారత బలమైన ఆధారముగా తయారవుతుంది. దాని సహాయముతో అతడు మహామానవుల పంక్తిలో కూర్చొనగలడు. తనతో పాటు ఇతరులను కూడా ధన్యులను చేయగలడు.

## 7. ఇది వృథా చేసే సమయము కాదు

సాధారణముగా భక్తులు భగవానుని పిలుస్తుంటారు. ఆయన సహాయము కొఱకు గిలగిలలాడుతుంటారు. కానీ అప్పుడప్పుడు భగవంతుడు కూడా భక్తజనులను తన అవసరము కొఱకు యాచించడము జరుగుతుంటుంది. అప్పుడు బదులుగా వారి స్థాయికి కావలసినదాని కంటే చాలా ఎక్కుగా ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది.

హనుమంతుని శ్రేష్టతను (వరిష్టత) ను గురించి తెలుసుకోవాలని రామలక్ష్మణులు అతనిని వెతుకుతూ ఋష్యమూక పర్వతమునకు వచ్చి ఏదోవిధముగా సీతను వెదికే పనిలో సహాయము చేయడానికి ఒప్పించారు. గంగను దాటడానికి బెస్తవాడి సహాయము అవసరమైంది. అతనిని ఆ పనిలో సహాయము చేయడానికి ఒప్పించారు. సరైన సమయములో సహాయపడిన జటాయువును గుండెలకు హత్తుకొని కృతజ్ఞత తెలిపారు. ఆ అనుభూతి వినే ప్రతివారిని, భావ విహ్వలులను చేస్తుంది. సముద్రము మీద వంతెన కట్టడానికి ఏ పనిముట్లు లేని వానరులు, ఎలుగుబంట్లు సహాయపడ్డాయి. వారి వుదారత వేల సంవత్సరాలు గడిచినా కూడా కథా రచయితలు మరపు రానివ్వలేదు.

మహాభారతం జరగాలి. దానిని నిర్వహించడానికి అర్జునుని వంటి మనస్వి యొక్క అవసరమున్నది. అర్జునుడు తటపటాయిస్తూ కుటుంబములోని వారిని చంపననీ, బిచ్చమెత్తుకుని తింటాననే సిద్ధాంతవాదాన్ని తర్కరూపములో ప్రస్తుతించడము మొదలుపెట్టాడు. భగవంతుడు వాని మనస్సునందలి బలహీనతను గుర్తించి కటువైన



శబ్దాలను ప్రయోగించి వత్తిడి తెచ్చి అతనిని ఆ కఠోరమైన పనికి సిద్ధము చేశాడు. భగవానుడు సర్వశక్తి సంపన్నుడు. మహాభారత యుద్ధమును ఒంటరిగానే జయించగలడు. కానీ అర్జునునికి శ్రేయస్సును ఇవ్వదలిచాడు. నిజమైన మిత్రత ఇలా వుంటుందని చూపించాడు. అతనిని యశస్విగా కూడా చేయదలచాడు. ఇందుచేతనే యుద్ధరంగంలో మధ్యలో నిలబడి అర్జునునికి సువిస్తృతమైన దర్శనశాస్త్రాన్ని బోధపరుస్తూ తన ప్రయోజనములో భాగము పంచుకోమని ఒప్పించాడు. అర్జునుడు దానివలన లాభమే పొందాడు – ఏమీ నష్టపోలేదు.

సుదాముడు అటుకుల మూటను ఇవ్వడానికి సంకోచిస్తున్నాడు. అవి బలవంతముగా లాక్కుని ఇచ్చినదానికి బదులుగా ద్వారకాపురిని సుదామాపురిగా రూపాంతరము చేశాడు శ్రీకృష్ణుడు. భక్తునికి, భగవంతునికి ఇతిహాసపరంపర ఈ విధముగానే కొనసాగుతుంది. ఎవరికైనా పాత్రతను పరీక్షించిన తరువాతనే మహత్వపూర్ణమైనవి లభిస్తాయి. వగలుపోతూ కన్నీరుకారుస్తూ రామభజన చేసి గొప్పగొప్ప అనుదానాలను పొందాలంటే వారు అనుదారత వల్ల వట్టి చేతులతో తిరిగి వెళ్ళవలసిందే. భగవంతుణ్ణి మోసము చేయలేరు. మజ్జిగ తీసుకున్న తరువాతనే గోపికలకు కూడా అనుగ్రహాన్ని అందించాడు. గోవర్ధన పర్వతాన్ని ఎత్తడానికి సహాయపడినవారే కృష్ణుని నిజమైన సఖులుగా గుర్తించబడ్డారు.

యుగపరివర్తన వంటి మహత్వపూర్ణకార్యానికి తగిన సమయము

ఇది. ఆదర్శవాదులైన సైనికులకు ఇవి కఠోరమైన పరీక్షా ఘడియలని చెప్తే అతిశయోక్తి కాదు. పాత చెత్తను తొలగించి ఆ ప్రదేశములో నూతన వుత్సాహభరితమైన సరంజామాను ప్రోగుచెయ్యాలి. ఇది మహా పరివర్తన యొక్క మహాక్రాంతివేళ. ఇందు పిరికివారు, లోభులు, భయగ్రస్తులు, విదూషకులు, నపుంసకులు మొదలగువారు ఎక్కడెక్కడ కనిపించినా తిరస్కారదృష్టితో చూస్తూ, చూసీచూడనట్లుగా ఉండాలి. ఇక్కడ వివరణ ఆయుధాలతో అలంకరించబడిన సేన గురించి ఇవ్వబడుతున్నది. వారే సమయము యొక్క గొప్పతనమును, ఆవశ్యకతను అర్ధము చేసుకోకుండా అక్కడా, ఇక్కడా షికార్లు కొట్టడము వల్ల సమయానికి చేతిలో ఆయుధము లేకపోవడము మూలముగా, సంపూర్ణ సైన్యము ఓడిపోవలసి వస్తే వారి మీద ప్రతివారికి రోషము వస్తుంది. ఆపదస్థితిలో ఆలసించి తన యొక్క, తన దేశము యొక్క గౌరవాన్ని మట్టిపాలు చేసేవారిగా అవమానాలకి గురి అవుతారు.

జీవంతులు, జాగృతాత్మలు, ప్రాణవంతులు ప్రతి ఒక్కరూ విశేషముగా ఈ విషయాన్ని తెలుసుకోవాలి. అదేమిటంటే వేల, లక్షల సంవత్సరముల తరువాత ఒక్కసారి మాత్రమే ఇటువంటి సమయము వస్తుంది. గాంధీగారి సత్యాగ్రహులుగా, బుద్ధుని పరివ్రాజకులుగా మారడానికి అవసరమైన అవకాశము అప్పుడే లభించింది. కాలము గడిచిపోయాక ఎవరైనా ఎంత మూల్యము చెల్లించినా పొందలేరు. హనుమంతుని, అర్జునుని పాత్రల కొఱకు ఇప్పుడు ఎంత ఆశపడి ప్రయత్నము చేసినా అలాంటి అవకాశము తిరిగిరాదు. కాలము



కొఱకు మనము ఎదురుచూడాలి కాని కాలము మన ఎవరికొరకు ఎదురుచూడదు. భగీరధుడు, దధీచి, హరిశ్చంద్రుడు మొదలైన వారి కంటే అధిక త్యాగాలు చేసినా వారి సౌభాగ్యము మరి ఎవరికీ దక్కదు.

కాలము మారుతున్నది. ప్రాతఃకాలపు బ్రహ్మముహూర్తము ఇప్పుడే. ఇప్పుడే అరుణోదయ దర్శనము అవుతున్నది. ఈ కొన్ని గంటలను మనము ప్రమాదవశాత్తూ పోగొట్టుకుంటే అది మళ్ళీ తిరిగి ఎలా వస్తుంది? యుగపరివర్తన సమయము ఐతిహాసికమైన అసాధారణమైన అవధి. ఇందులో ఎవరు ఎంతటి పురుషార్ధాన్ని చూపిస్తే వారికి అంతటి వుచ్చకోటికి చెందిన శౌర్యపతకాలు లభిస్తాయి. కాలము గడిచిపోయాక పాము జారిపోయాక ఆ ప్రదేశాన్ని కఱ్ఱలతో కొట్టినట్లుగానే ఉంటుంది.

ఈ రోజులలో మనిషి భాగ్యము, భవిష్యత్తు కొత్త విధానముతో మరల వ్రాయబడుచున్నది. ఇటువంటి విలక్షణమైన సమయము వేల లక్షల సంవత్సరముల తరువాతే వస్తుంది. దీన్ని పోగొట్టుకున్నవారు ఎల్లవేళలా పశ్చాత్తాపడవలసి వుంటుంది. ఎవరైతే ఈ కాలాన్ని సదుపయోగము చేసుకుంటారో వారు సర్వదా ఎల్లప్పటికీ అజరామరులుగా మిగిలిపోతారు. గోవర్ధన పర్వతము ఒక్కసారే ఎత్తబడినది. సముద్రము మీద వంతెన ఒకేసారి కట్టబడినది. ఇలాంటి అవకాశాలు మళ్ళీ మళ్ళీ వస్తాయి, మాకు నచ్చినపుడే మేము చేస్తాము, ఆ లాభాలను పొందుతాము అని ఆలోచించేవారు చాలా తప్పు చేస్తున్నారు. ఈ పొరపాటును ఎప్పటికీ దిద్దుకోలేరు.

జనులు తమ పురుషార్థముతో అనుకూల పరిస్థితులను వుత్పన్నము చేసుకుంటారు. కానీ మానవునికి భగవంతుని వుపాయాల శ్రేయస్సు ఎప్పుడో అనాయాసముగా అప్పుడప్పుడు మాత్రమే లభిస్తుంది. అర్జునుని రథాన్ని శ్రీకృష్ణుడు ఒక్కసారే నడిపాడు. వారు సారథి మాత్రమే కాదు, ఆజ్ఞలను తక్షణమే పాటించి పనిచేసి చూపించాడు. రామలక్ష్మణులను తన భుజాన మోసే భాగ్యము హనుమంతునికి దొరికింది. వారు కోరి హనుమంతుని బలవంతము చేసి అతని భుజాల మీద కూర్చోనేవారు. ఇటువంటి పరిస్థితులు మళ్ళీ వస్తాయనే ఆశ ఎవరూ ఎప్పుడూ పెట్టుకోరాదు.

బ్రహ్మసృష్టిని ఒకేసారి రచించాడు. తరువాత తమ పద్ధతిలో పరిస్థితులుజరుగుతూనే ఉన్నాయి. నవయుగ సృజన ఈ రోజుల్లోనే జరుగుచున్నది. సముద్రమంథన ఒక్కసారే జరిగింది. దాన్నించి 14 రత్నాలు ఒక్కసారే వచ్చాయి. ఇటువంటి సంఘటనలు ఎప్పుడు పడితే అప్పుడు జరుగుతాయని అనుకోకూడదు. అలాంటి ఆశ కూడా పెట్టుకోకూడదు.

అవాంఛనీయత పలాయనము మరియు ఔచిత్య స్థాపన యొక్క బ్రాహ్మీముహూర్తము ఈ ఒక్కసారి మాత్రమే వచ్చింది. మళ్ళీ ఎప్పుడైనా మనము ఈ మనుష్యజన్మలో దీనిని చూడగలము అని ఆశించడము ఒక విధముగా అవాంఛనీయతే అవుతుంది. ఇటువంటి పుణ్యవేళలో లాభము పొందుట నుండి విచారశీలురైన వారు తప్పుకోవడము ఎంత మాత్రమూ మంచిది కాదు. ఇది పోగొట్టుకోకుండా వుండటము మంచిదని తెలుసుకోవాలి.



## 8. వుద్ధరించేవారితో కలిసిపోవాలి

భగవానుని ప్రేరణ మరియు ఆయన మార్గదర్శకత్వంతో నూతన నిర్మాణ ప్రయోజనము ఈనాడు జరుగుతున్నది. అది ఒక తీవ్రమైన సరితా ప్రవాహముగా భావించి నడవాలి. ఆ ధారను ఆశ్రయించి పట్టుకున్నతర్వాత ఎవరు ఎక్కడినుంచైనా, ఎక్కడికైనా చేరగలరు. తుఫాన్‌తోపాటు ఎగిరిన ఆకులుకూడా సహజంగానే ఆకాశాన్నంటుతాయి. పొడవైన చెట్టును ఆధారంగా తీసుకున్న ఒక బలహీనమైన లత కూడా అంత ఎత్తుకు ఎదగగలదు. నూతన నిర్మాణము మహాకాలుని ప్రణాళిక లేక ప్రేరణ. దాని విస్తారము, సూత్రసంచాలకులు ఎంత నిర్ధారణ చేసి వుంచాడో అంతే వుంటుంది. ఈ విశ్వాసాన్ని దృఢము చేసుకుంటే మిగిలిన ఇతర సమస్యలన్నీ సరళమైపోతాయి. **నూతన నిర్మాణ కార్యక్రమము ఎటువంటిదంటే దానికొరకు ఇల్లు-వాకిలి, గృహస్థధర్మము, పనిపాటలు వదిలివేసి సమయమంతా సాధువులలాగ, బాబాజీలలాగ గడపవలసిన పనిలేదు. ఈ పనికి కేవలము నిత్యము రెండు గంటలు ఇస్తూవుంటే అసాధారణమైన ప్రగతి సంభవమవుతుంది.** కొన్ని గంటలు పరమార్థప్రయోజనాలకు పనిచేస్తే ఎంత అధిక పరిణామము లభిస్తుందంటే దానిని ఆదరణీయము, అభినందనీయము అని చెప్పవచ్చును.

ఈ యుగధర్మ నిర్వహణకు మన కుటుంబాన్ని (గాయత్రి పరివార్) ప్రేరేపణ చేయచున్నాము. ప్రారంభంలో ఆలోచించినది తమ పరిజనుల సహకారంతోనే రెండువేల సంవత్సరంలో జరిగే పూర్ణాహుతిలో ఒక కోటిమంది పాల్గొనగలరు అని, కానీ పరిజనుల

ఉత్సాహము మరియు సమయముయొక్క గొప్పదనము మరియు ఆవశ్యకత చూసి ఇది రెండింతలు చేయబడినది. ఇప్పుడు ఐదు, ఐదు సంవత్సరాలలో రెండు పూర్ణాహుతులు జరుగుతాయి. 1. 1995 లో. 2. 2000లో. ఈ రెంటిలో ఒక్కొక్క లక్షవేదీయ దీపయజ్ఞము లుంటాయి. ఈ ప్రకారంగా ఒక కోటిమంది యాజకులు ఇందులో పాల్గొంటారు. ప్రజలయొక్క అంతఃకరణములలోని ఉత్సాహము ఉప్పొంగడము చూస్తుంటే సంకల్పము తీసుకున్నదానికంటే ఎన్నోరెట్లు అధికంగా ముందుకు సాగుతున్నది. అనుకున్నదానికంటే చాలా ఎక్కువ లక్ష్యమును సాధించగలము.

ఇది కల్పనమాత్రమే కాదు. దివ్యసంరక్షణలో సక్రియమవుతున్న ఉత్సాహము. "బిందువు బిందువు నుండి సముద్రం" యొక్క ఉపమానము చరితార్థమౌతుంది. ప్రస్తుతపు ఐదు లక్షల పరిజనులనుండి ఒక లక్షమంది ప్రాణవంతులైన వరిష్ఠులు అగ్రదూతల యొక్క భూమికను నిర్వహించటానికి వెతికి తీయబడుచున్నారు. వారికి ఒక చిన్న తేలికైన పని అప్పచెప్పబడినది. వారు ప్రతిదినము ఐదుమంది లేక పదిమంది పరిచితులకు నూతనంగా అచ్చువేయబడిన 21 వ శతాబ్దమునకు సంబంధించిన సాహిత్యాన్ని చదివించుట, వినుపించుట చెయ్యాలి. గంట, రెండు గంటల సమయాన్ని ఇచ్చేవారికి ఈ పని చాలా తేలికైనది.

ఈ లెక్కన పదిరోజులలో ఈ సెట్టు చదివి వినిపిస్తే ఒక నెలలో పదిహేనుమంది, సంవత్సరంలో 150 మంది వ్యక్తులకు ఈ నవచేతనా సందేశం అందించబడుతుంది. ఈప్రకారంగా ఐదు సంవత్సరములకు ఈ సంఖ్య 900 లకు చేరుతుంది. ఈవిధంగా ఒక లక్షమంది పరిజనులద్వారా 5 సంవత్సరాలలో, 9 కోట్లమంది యుగచేతనతో



అనుప్రాణితము అవుతారు. ఈ సంఖ్య ఆశ్చర్యజనకంగా వుంటుంది. కానీ ఇది కనీసపు లెక్క. నైష్ఠిక పురుషార్థము కలవారు 10 రోజులలో పదిమందికి చదివి వినిపించగలరు. అప్పుడు ఈ సంఖ్య రెట్టింపవుతుంది. అనగా 18 కోట్లు. రాబోయే ఐదు సంవత్సరాలలో నైష్ఠికుల సంఖ్య పెరుగుతుంది. అనగా పంచవర్షీయ పురుషార్థముకంటే కూడా ఎక్కువమందిని అనుప్రాణితము చెయ్యగలము. సఫలతా శాతం ఎంత తగ్గించినాకూడా ఐదు సంవత్సరముల తర్వాత కోటి లేక రెండు కోట్లమందిని నిలబెట్టడము కష్టము కాదు.

ఈ పరివారానికి దైనికజీవితంలో చాలా పనులు అప్పగించబడ్డాయి. వాటిలో ఒకటి రోజుకు 108 సార్లు గాయత్రీమంత్రజపము చేయుట. అదే సమయములో ప్రాతఃకాలీన సూర్యోదయ ధ్యానము, ఆ సవితా తేజస్సు కణకణంలో రోమరోమంలో కల్సిపోయి సాధకుని శరీరము ఓజస్వి, తేజస్వి, వర్చస్వీగా మారుతున్నట్లు అనుభూతి చెందాలి. ఈ అనుభవము సాధకుడి ఉత్సాహాన్ని, సాహసాన్ని ఎన్నోరెట్లు ఎక్కువ చేస్తుంది.

ఈ సాధనయొక్క ఒక పక్ష మేమిటంటే. దీనికి ఉద్గమకేంద్రమైన శాంతికుంజ్‌కి ఒక్కసారి మానసిక ప్రదక్షిణ చెయ్యాలి. ఇక్కడ గత 65 సంవత్సరాలుగా అఖండజ్యోతి వెలుగుతోంది. దాని సమీపంలో కూర్చుని దానినుంచీ వస్తున్న ప్రాణచేతనను తనలోకి అవధారణ చేస్తున్నట్లు భావించాలి.

విచారక్రాంతి – జ్ఞానయజ్ఞము. దీనిని ప్రతిరోజు అవగాహన చేసుకోవాలి. 21 వ శతాబ్దికి సంబంధించిన పుస్తకాలను ఆ క్రమంలోనే ప్రతీనెలకి 6 పుస్తకాల చొప్పున అచ్చు వేసే ప్రణాళిక ఉంది. నిత్యమూ 20 పైసలు అంశదానము తీసినప్పుడు నెలకు 6 రూపాయలు

పోగవుతుంది. ఈ ధనంతోనే అచ్చువేసిన కొత్త పుస్తకాలు ఒక లక్షమంది పాఠకులకు లభిస్తాయి. ఒకరినుండి తీసుకొని పదిమందివరకు చదువుట, చదివించుట అనేది కష్టమైన పనికాదు. ఈ పనిని రెండుగంటల సమయదానమిచ్చేవారు పూర్తిచేయగలరు. ఈ అధ్యయన కార్యక్రమము నియమిత రూపంలో జరుగుతూ వుంటే ఐదు సంవత్సరములలో నిర్ధారించబడిన పాఠకుల సంఖ్య పూర్తవుతుంది. ' అధికస్య అధికం ఫలం '- ఈ సూక్తి అనుసారంగా యుగచేతన స్వరూపము ఎంత ఎక్కువమంది తెలుసుకుని హృదయంగమము చేసుకుని వ్యావహారిక జీవితంలో దానిని దింపుకోగలరో అంత మంచిది.

1990 వసంతపంచమినుండీ ఈ జ్ఞానయఙ్ఞము ప్రారంభించబడుతోంది. 1995 లో ఈ మహాపూర్ణాహుతికి అర్ధపూర్ణాహుతి జరుగుతుంది. ఆ నిమిత్తంగా ఒక లక్షవేదీయ యజ్ఞములు వసంతపంచమినాటికి సుసంపన్నమౌతాయి. ఈవిధంగా ఒక లక్ష దీపయజ్ఞాలు మరియు ఒక కోటి జ్ఞానయజ్ఞములు, జపయజ్ఞముల సంకల్పము అప్పటికి పద్ధతిగా పూర్తవుతాయి.

ఇది ప్రథమ పంచవర్ష ప్రణాళిక. 2000 సంవత్సరానికి ఇంకా 10 సంవత్సరాలు వున్నాయి. రెండు లక్షల దీపయజ్ఞములు, రెండు కోట్ల జ్ఞానయజ్ఞాలు తేలికగా పూర్తికావచ్చు. వర్తమానములో పెరుగుతున్న పరిజనుల సంఖ్యను, వారి ఉత్సాహాన్ని చూస్తుంటే ప్రతిఫలము అధికంగానే ఉంటుందనే సంభావన కలదు.

పైన చెప్పినదంతా కర్మకాండకి సంబంధించినది. నిర్ధారణలను జీవితంలోకి దింపుకోగలిగితే ప్రతిఫలము ఇంకా ఎక్కువ ప్రభావకారిగా వుంటుంది. **శారీరక స్ఫూర్తి, మానసిక ఉల్లాసము మరియు**



**భావనాత్మక సంవేదనల యోగసాధన ప్రతివొక్కరూ నిత్యమూ, నియమంగా చేయాల్సివుంటుంది.** మితవ్యయతను అభ్యసించి మిగిలిన సమయాన్ని, ధనాన్ని జీవన చర్యలో యుగచేతనకు అందిస్తూవుంటే వారు పుణ్యాత్ములుగా మరియు అధిక ధర్మపరాయణులుగా మారుతూ వుంటారు. వెలిగే దీపమే ఆరిపోయే దీపాలను వెలిగిస్తుంది. ఒక లక్షతో ఆరంభమైన యుగచేతనా అభియానము 5 సంవత్సరాలలో కోట్లమందిని తన పరిధిలోకి తెచ్చి ప్రభావితము చెయ్యడము జరుగుతే ఆశ్చర్యపోవలసినది ఏమీ లేదు. ఈ క్రమము ముందుకు నడుస్తూ వుంటే సమస్త మానవజాతి ఈ ప్రభావక్షేత్రంలోనికి వచ్చి ప్రగతిశీలత ఉత్సాహంతో కనిపించడము, మానవీయ గరిమకు అనురూపమైన ఉత్కృష్ట ఆదర్శవాదితను అలవరచుకున్న జనాలు కన్పించే రోజులు ఎంతో దూరంలో లేవు.

గడచిన ఒక శతాబ్దమునుండి చెడు ఆలోచనలు, చెడుపనులు వరదలాగా విజృంభిస్తున్నాయి. ప్రజలు భ్రష్టాలోచనలకు మరియు దుష్కర్మలకు అలవాటుపడ్డారు. పతనక్రమము ఎక్కడినుంచో వెళ్ళి ఎక్కడికో చేరింది. ప్రజలు క్రిందకి జారడము పడెయ్యడంలో ప్రతిస్పర్ధను పెంచుకుంటున్నారు. ఈ ప్రవాహాన్ని వెనక్కి తిప్పేస్తే రాబోయే ఒక్క శతాబ్దంలోనే సదాశయముయొక్క ఉత్సాహవంతమైన అభివృద్ధి కూడా జరుగుతుంది. జారేవాళ్ళు, క్రిందికి లాగేవారు, ఒకవేళ తమ గతివిధులను మార్చుకుని పైకెత్తే ప్రయత్నము చేస్తే ఉజ్జ్వలభవిష్యత్తుయొక్క సంభావనలు సాకారమవ్వడంలో కొంచెంకూడా సందేహము వుండదు.

************

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 9

# ప్రజ్ఞావతారము యొక్క విస్తార ప్రక్రియ

(

**మూల్యము :**

అక్షరకూర్పు : శ్రీమతి లక్ష్మిగోపాల్, శ్రీమతి రాజ్యలక్ష్మి, కుమారి వి. శివ చందన
డిజైన్ : వై.హెచ్.ఎస్.ప్రసాద్, హైదరాబాద్.

ప్రకాశకులు : హిందీ: **యుగనిర్మాణయోజన, గాయత్రీ తపోభూమి,** మథుర

ముద్రణ మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.
ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)
2.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)
3.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)
4.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)
5.సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)
6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)
7.జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)
8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)
9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)
10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)
11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)
12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)
13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)
14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్ధసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్ధ్ సాధనా)
15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)
16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)
17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)
18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)
19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)
20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)